www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 30 డిసెంబరు 2022

కలెక్టర్ కుమారునికి గవర్నర్ అభినందన

భీమవరం: ఉమ్మడి హ్యాండ్ రైటింగ్ అండ్ కాలిగ్రఫీ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి నుంచి జాతీయస్థాయి చేతిరాత పోటీలకు ఎంపికైన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి కుమారుడు జివితేష్‌ను గవర్నర్ అభినందించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. విజయవాడకు చెందిన జాతీయస్థాయి కాలిగ్రఫీ చేతిరాత ప్రత్యేక నిపుణులు భువనచంద్ర ఆధ్వర్యంలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ రాజభవన్‌లో అభినందించారు. ఆంగ్లభాషలో చూడచక్కని చేతిరాతను చూసిన గవర్నర్ జివితేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. చేతిరాత ద్వారా విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించొచ్చని, చదువుతోపాటు అందంగా రాయడం ఒక కళ అని గవర్నర్ అన్నారు.

శ్రామికుల చర్చలకు వేదిక పోరుగడ్డ

2 నుంచి భీమవరంలో సిఐటియు 16వ రాష్ట్ర మహాసభ
సదస్సులు, జాతాలు, వాల్‌రైటింగ్ ద్వారా విస్తృత ప్రచారం
2న భారీ ప్రదర్శన, బహిరంగ సభకు తరలిరానున్న అగ్రనేతలు
3, 4 తేదీల్లో ప్రతినిధుల సభలో కార్మిక, ఉద్యోగుల సమస్యలపై చర్చ
చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్న ఆహ్వాన సంఘం



ప్రజాశక్తి - భీమవరం

శ్రామిక పోరాటాల రథసారధి సిఐటియు రాష్ట్ర 16వ మహాసభ జనవరి 2, 3, 4 తేదీల్లో పోరాటాల పురిటిగడ్డ, రెండో బార్డోలిగా పేరొందిన భీమవరంలో ఘనంగా జరగనుంది. దీనికి సంబంధించి ఆహ్వాన సంఘం ఆధ్వర్యాన సుమారు నెల రోజులుగా విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ సందర్భంగా జనవరి 2న భీమవరంలో కార్మిక, ఉద్యోగుల భారీ ప్రదర్శన, బహిరంగ సభకు పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాలతోపాటు పరిసర జిల్లాల కార్మికులు పెద్దసంఖ్యలో తరలిరానున్నారు. ఈ సభలో కేరళ న్యాయ, పరిశ్రమల శాఖామంత్రి పి.రాజీవ్, సిఐటియు జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కె.హేమలత, తపన్‌సేన్, పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ఇళ్ల వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జీ, సిఐటియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్.నర్సింగరావు, ఎం.ఎ.గఫూర్, జాతీయ ఉపాధ్యక్షులు జె.బేబీరాణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా భీమవరం పాత బస్టాండ్ నుంచి ప్రధాన వీధుల గుండా కొత్త బస్టాండ్ వరకూ ప్రదర్శన సాగనుంది. అనంతరం కేశవరావు హైస్కూల్ గ్రౌండ్‌లో బహిరంగ సభ జరగనుంది.

మహాసభ నిర్వహణకు ఆహ్వాన సంఘం ఏర్పాటైన నాటి నుంచి చురుగ్గా ఏర్పాట్లు సాగాయి. ఒకపక్క ఏర్పాట్లు, మరోపక్క ప్రచారం రెండు జిల్లాల్లోనూ విస్తృతంగా సాగింది. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రపంచ ఆర్థిక మాంద్యం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల ఫలితం తదితర అంశాలపై భీమవరంలో రెండు సదస్సులు, తణుకు, తాడేపల్లిగూడెంలో ఒక్కోటి చొప్పున సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సుల్లో కార్మిక నేతలతోపాటు ఆయా పట్టణాల్లోని ప్రముఖులు, వ్యాపార సంఘాల, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు సైతం పాల్గొని మహాసభకు తమ సంఘీభావం ప్రకటించారు. కరపత్రాలు, వాల్‌పోస్టర్ల ద్వారా ప్రతి గ్రామం, పట్టణాల్లో పెద్దఎత్తున ప్రచారం సాగించారు. కార్మిక వాడల్లో గేటుమీటింగ్‌లు నిర్వహించి మహాసభ నిర్వహణ గూర్చి కార్మికులకు నేతలు వివరించారు. వాల్‌రైటింగ్‌తోపాటు పట్టణంలో బ్యానర్లు, ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేసి తమదైన శైలిలో విస్తృత ప్రచారం సాగించారు. ఇక ఈ నెల 27, 28, 29 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా ప్రచార జాతాలు పర్యటించి రెండో తేదిన ప్రదర్శన, బహిరంగ సభ గూర్చి జనంలో విస్తృత ప్రచారం సాగించాయి. ఇక మహాసభ ప్రారంభానికి ముందు రోజు జనవరి ఒకటో తేదీన కార్మిక, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వాల విధానాల ఫలితం, కార్మిక, ఉద్యోగుల సంఘటితం ఆవశ్యకతపై కళారూపాలు ప్రదర్శించనున్నారు. దీంతోపాటు 2న ప్రదర్శన, బహిరంగ సభతోపాటు 3, 4 తేదీల్లో జరగనున్న ప్రతినిధుల సభకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రదర్శన, బహిరంగ సభలో వేలాది మంది వివిధ తరగతుల కార్మికులు, జనం పాల్గొననున్నారని ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్ తెలిపారు. మహాసభ విశిష్టతపై అన్ని కార్మికవాడల్లో విస్తృత ప్రచారం నిర్వహించామని, దీనికి మంచి స్పందన లభించిందని తెలిపారు. పట్టణంలో అలంకరణ పనులు ప్రారంభమయ్యాయని, మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశామని రాయ్ చెప్పారు. సిఐటియు ఆవిర్భవించాక ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో రాష్ట్ర మహాసభ నిర్వహించడం ఇదే తొలిసారని వివరించారు. ఈ అపూర్వఘట్టంలో ఉమ్మడి జిల్లాలోని కార్మికులు, ఉద్యోగులంతా పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినదించాలని పిలుపునిచ్చారు.



ప్రతినిధుల సభా వేదిక ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న నేతలు

వేగంగా రీసర్వేకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో రీసర్వేను మరింత వేగవంతం చేసేలా అన్ని విధాలా చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. గురువారం విజయవాడ సిసిఎల్ఎ కార్యాలయం నుండి వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం, రీసర్వే అంశాలపై కలెక్టర్లతో సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భీమవరం కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ జెవి.మురళి, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రీసర్వే కింద ఎంపిక చేసిన గ్రామాల్లో గ్రౌండ్ టు థింగ్ అనంతరం గ్రౌండ్ వ్యాలిడేషన్ ప్రక్రియను కూడా త్వరితగతిన చేపడతామన్నారు. దీనికి అన్నివిధాలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఒ దాసి రాజు, ఆర్అండ్‌బి అధికారి ఎస్.లోకేశ్వరరావు, వ్యవసాయ శాఖాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి జాషువా, పంచాయతీరాజ్ శాఖాధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి



మాట్లాడుతున్న మంత్రి తానేటి వనిత

దళితుల అభ్యున్నతికి కృషి

హోం శాఖా మంత్రి తానేటి వనిత

ప్రజాశక్తి - తణుకు

తమ ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి కృషి చేస్తుందని రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. గురువారం పట్టణంలోని ఎన్‌టిఆర్ పార్క్ వద్ద మాదిగల ఆధ్వర్యంలో నిర్వహించిన చైతన్యభేరీలో మంత్రులు తానేటి వనిత, కారుమూరి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఎస్‌సిల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. గత పాలకులు దళితులను వారి రాజకీయ అవసరాలకు వాడుకున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో బాపట్ల ఎంపీ నందిగాం సురేష్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, లిడ్‌క్యాప్ ఛైర్మన్ కాకుమాని రాజశేఖర్, ఎస్‌సి కమిషన్ సభ్యులు కంటిపోగు బసవరాజు, సంచార జాతుల కార్పొరేషన్ ఛైర్మన్ పెంద్ర వీరయ్య పాల్గొన్నారు.

పెన్షన్ల రద్దు యోచన దారుణం

సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం

ప్రజాశక్తి - పాలకోడేరు

వివిధ కారణాలు చూపి ఉన్న పెన్షన్లను రద్దు చేయాలనుకోవడం దుర్మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం విమర్శించారు. మండల కేంద్రమైన పాలకోడేరులో సిపిఎం మండల కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథి బలరాం మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు ఎక్కువ వస్తున్నాయనే పేరుతో రేషన్ కార్డులు, పింఛన్లను ప్రభుత్వం రద్దు చేయడం అన్యాయమన్నారు. ఒకపక్క ప్రభుత్వమే విద్యుత్ ఛార్జీలు పెంచి, టారిఫ్ ఛార్జీల పేరుతో, వివిధ రూపాల ట్యాక్స్‌లతో బిల్లులు పెంచి ప్రభుత్వమే గతంలో ఒకే ఇంట్లో రెండు పెన్షన్లు వస్తున్నాయని ఒకటి రద్దు చేసిందని గుర్తు చేశారు. ఇప్పుడు రెండో పెన్షన్ కూడా రద్దు చేయడం చాలా దుర్మార్గమన్నారు. వెంటనే దీన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల ధాన్యం సొమ్మును వెంటనే చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల కార్యదర్శి అసిరియ్య, సభ్యులు వైఎస్ఎన్.మూర్తి, కె.గోపాల్‌రాజు, డి.మరియమ్మ, పి.రంగారావు, జి.బాబూరావు, దుర్గ, కె.లక్ష్మి పాల్గొన్నారు.

గీతవృత్తి రక్షణకు పాలసీలో మార్పు కోసం పోరు

ఎపి కల్లుగీత కార్మిక సంఘం హెచ్చరిక

భీమవరం: కల్లుగీత వృత్తిని రక్షించుకునేందుకు పాలసీలో మార్పులు చేసేంత వరకూ పోరాటం చేస్తామని ఎపి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జుత్తిగ నరసింహమూర్తి తెలిపారు. స్థానిక యుటిఎఫ్ భవనంలో భీమవరం డివిజన్‌స్థాయి కల్లుగీత సొసైటీల అధ్యక్షులతో సమావేశం గురువారం నిర్వహించారు. కడలి పాండు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడారు. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కల్లు పాలసీలో ఒక్క ఎక్స్‌గ్రేషియో తప్ప మిగిలినవన్నీ గత పాలసీలో ఉన్నవేనన్నారు. వృత్తిని రక్షించడంగాని, గీతన్నల రాతను మార్చేలాగాని పాలసీలో ఒక్క మార్పు కూడా చేయలేదని విమర్శించారు. కులాలవారీ కార్పొరేషన్లు పెట్టి కల్లు గీత కార్మికులను చీల్చారు తప్ప ఏ కులం వారినైనా ఉద్ధరించారా అని ప్రశ్నించారు. ఉమ్మడి కల్లుగీత కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేయడం తగదన్నారు. ఉమ్మడి కార్పొరేషన్‌కు తక్షణం రూ.5 వేల కోట్లు నిధులు కేటాయించి గీత కార్మికుల సంక్షేమం కోసం పని చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బొక్కా చంటి, చింతపల్లి చిన్న వీరాస్వామి, కోమటి సత్యనారాయణ, దొంగ సత్యనారాయణ, కాగిత రాధాకృష్ణ, వీరవల్లి బాబ్జి, కవురు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యాత్రలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ రామరాజు

ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరించాలి

సైకిల్ యాత్రలో ఎంఎల్ఎ మంతెన రామరాజు

ప్రజాశక్తి - కాళ్ల

వైసిపి ప్రభుత్వం ఆక్వా రైతుల పాలిట శాపంగా తయారైందని, రైతుల కష్టాలను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఎంఎల్ఎ మంతెన రామరాజు అన్నారు. 'ఇదేం ఖర్మ' కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలో పలు గ్రామాల్లో సైకిల్ యాత్ర నిర్వహించారు. కాళ్ల నుంచి ప్రారంభమైన యాత్ర దొడ్డనపూడి, కాళ్లకూరు, జువ్వలపాలెం, ఏలూరుపాడు, ప్రాతాళ్లమెరక, పల్లిపాలెం, కలవపూడి, మోడీ, మాలవానితిప్ప, ఆనందపురం, మేకలదిబ్బ, లక్ష్మీ నరసింహపురం గ్రామాల మీదుగా సాగింది. గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలనుద్దేశించి ఎంఎల్ఎ రామరాజు మాట్లాడుతూ ఉండి నియోజకవర్గంలో కీలకమైన వరి, ఆక్వారంగాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తీరతాయన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే అమరావతి వరకు సైకిల్ యాత్ర చేపడుతానన్నారు. కార్యక్రమంలో టిడిపి నేతలు జివి.నాగేశ్వరరావు, కరిమెరిక నాగరాజు, యశోద కష్ణయ్య, తోట ఫణిబాబు, అడ్డాల శివరామరాజు, అడ్డాల గణపతిరాజు, గోకరాజు నాగరాజు, నంబూరి త్రిమూర్తులురాజు, మంతెన ఆంజనేయరాజు, కంతేటి శ్రీనివాసరాజు, ఉద్దరాజు శ్రీనివాసరాజు, బండారు వేణుగోపాలరావు, ఆరేటి వెంకటరత్న ప్రసాద్, సాగిరాజు సోమరాజు, వీరవల్లి శ్రీనివాసు, మంతెన పెద్ద నరసింహారాజు, అల్లూరి దొరై చౌదరి, గోకరాజు వెంకట శివరామరాజు, మల్లేశ్వరరావు, కిషోర్ వర్మ, బాలాజీ పాల్గొన్నారు.



తడిఆరని కన్నీళ్లు..

ఆమె కన్నీరు కారుస్తోంది.. తనకు రక్షణ లేదంటూ ఎక్కెక్కి ఏడుస్తోంది.. మృగాళ్ల వికృత చేష్టలు, చూపుల నడుమ ఇమడలేకుంది.. ఒకపక్క అభివృద్ధిలో అద్భుతాలు సృష్టిస్తున్నాం.. సంప్రదాయాల్లో మనమే ఆదర్శం.. ప్రగతిలో పరుగులు పెడుతున్నాం అంటూ గొప్పలు చెప్పకుంటున్నాం. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా మహిళలకు రక్షణ లేని దౌర్భాగ్యస్థితిలో ఉన్నామంటే మన సమాజం ఎటువైపు పోతుందనేది అర్థం చేసుకోవచ్చు. మహిళలపై అత్యాచారాలు, వరకట్న వేధింపులు రోజురోజుకీ ఎక్కువవుతున్నాయి. ముక్కుపచ్చలారని పసి జీవితాలను మృగాళ్లు మొగ్గలోనే చిదిమేస్తున్నారు. మహిళల రక్షణ కోసం అంటూ ప్రభుత్వాలు చట్టాలు చేస్తూనే ఉన్నాయి. అయినా మహిళలపై వేధింపులు, హత్యలకు అడ్డుకట్ట పడడం లేదు.

ఏటా పెరుగుతున్న అఘాయిత్యాలు, హత్యలు

వరకట్న వేధింపులకు వివాహితలు బలి

చిన్నారులపై ఆగని అత్యాచారాలు

కాగితాలకే మహిళా చట్టాలు పరిమితం

ప్రజాశక్తి - డెస్క్

జిల్లాలో రోజూ ఏదోక మూలన అఘాయిత్యాలు, మహిళల పట్ల వేధింపులు సాగుతూనే ఉన్నాయి. ఆపదలో ఉన్న అబలల కేకలు అరణ్యరోదనగా మిగిలిపోతున్నాయి.. నిర్మానుష్య ప్రాంతాలకు లాక్కెళ్లి ఆటవికంగా దాడి చేసి అంతమొందించడం పరిపాటిగా మారింది. జిల్లాలో ఈ ఏడాది కూడా చోటుచేసుకున్న ఘటనలే దీనికి నిదర్శనం. దిశ, నిర్భయ ఘటనలతో తల్లిదండ్రులు తమ పిల్లలను బయటకు పంపాలంటేనే భయపడుతున్నారు. తాజాగా పాఠశాలలకు వెళ్తున్న బాలికలపై ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులే అఘాయిత్యాలకు పాల్పడటం మరింత ఆందోళన కల్గిస్తోంది. ఈ సంవత్సరం ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో జరిగిన కొన్ని సంఘటనలు మీ ముందుకు..

అత్యాచారాలు..

- జంగారెడ్డిగూడెంలో ఐదేళ్ల చిన్నారిపై కాకి శ్రీకాంత్ అత్యాచారం చేశాడు.
- మొగల్లు గ్రామానికి చెందిన యువతిని అదే గ్రామానికి చెందిన బండారు దివ్యతేజపై పలుమార్లు అత్యాచారం చేశాడు. యువతి ఫిర్యాదుమేరకు యువకుడిపై కేసు నమోదు చేశారు.
- ఏలూరులోని కతేపువీధికి చెందిన మహ్మద్ ఇర్ఫాన్ అలియాస్ రజాక్ నగరానికి చెందిన బాలికను ప్రేమ పేరుతో లోబర్చుకుని అత్యాచారం చేశాడు.

మండలంలోని మినిమించిలిపాడుకు చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన గొల్ల ఆనందకుమార్ అత్యాచారం చేశాడు.

- ఏలూరు పరిధిలోని గ్రామానికి చెందిన బాలికపై తండ్రి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు.
- ఏలూరు నగరానికి చెందిన బాలికపై సమీపంలో ఉంటున్న రాజారత్నం అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

జంగారెడ్డిగూడెంకు చెందిన ఓ యువతి స్నానం చేస్తున్న ఫొటోలు తీసి ఆమెను బెదిరించి వినయ్‌కుమార్ అత్యాచారం చేశాడు.

- కైకలూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై శ్రీనివాస్ అత్యాచారానికి పాల్పడి ఆమెను గర్భవతిని చేశాడు.
- శృంగవృక్షం గ్రామానికి చెందిన బాలికపై వీరవాసరం మండలం అండలూరు గ్రామానికి చెందిన నల్లి దిలీప్‌కుమార్ అత్యాచారం చేశాడు. బాలిక ఫిర్యాదు మేరకు అతనిపై ఫోక్సో కేసు నమోదైంది.

25.5: ఆచంట మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన ఆర్.అనిల్‌కుమార్ అత్యాచారం చేశాడు. అతనిపై ఫోక్సో కేసు నమోదైంది.

- పెదపాడు మండలంలోని ఇంటర్ చదువుతున్న యువతిపై అదే ప్రాంతానికి చెందిన వలదాసి చక్రవర్తి అత్యాచారానికి పాల్పడ్డాడు.
- దెందులూరు మండలం ఓ గ్రామంలో బాలికపై అదే గ్రామానికి చెందిన ఆంతోని రాజు అతాచారానికి పాల్పడ్డాడు. బాలిక నాయనమ్మ ఫిర్యాదు మేరకు నిందితుడిని అరెస్టు చేశారు.
- టపాసులు ఇస్తామని చెప్పి మొగల్తూరు మండలంలోని ఓ బాలికపై సమీపంలో ఉంటున్న ఆకన శ్రీను అత్యాచారానికి పాల్పడ్డాడు.
- ఆకివీడు మండలం పెదకాపవరం గ్రామానికి చెందిన దళిత మహిళపై అదే ప్రాంతానికి చెందిన వైసిపి నాయకుడు దత్తాడ అబ్రహం అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు.

ఆత్మహత్యలు..

- ★ఏలూరు నగరంలోని కానిస్టేబుల్ సంసుద్దీన్ భార్య రాదియా బసిరి భార్యా భర్తల మధ్య గొడవల నేపథ్యంలో మనస్తాపం చెంది ఉరేసుకుని మృతి చెందింది.
- ★యువకుల వేధింపులు తాళలేక ఏలూరులోని ఓ ప్రాంతానికి చెందిన యువతి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.
- ★తణుకులోని ఆపిల్ ఆసుపత్రికి అనుబంధంగాఉన్న నర్సింగ్ కళాశాలలో చదువుతున్న పూళ్ల గ్రామానికి చెందిన ఎం.షారోనుకుమారి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.
- ★ భర్త, అత్తమామల వేధింపులు తాళలేక కొయ్యలగూడెం అశోక్‌నగర్‌కు చెందిన వివాహిత (వాలంటీర్) ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది.
- ★పురుగులు మందు తాగి వివాహిత కాతిన నాగమ్మ ఆత్మహత్య చేసుకుంది.
- ★భర్త రాఖేష్ వేధింపులు తాళలేక పెదపాడు మండలం వట్లూరు పంచాయతీ శౌరీపురానికి చెందిన పొన్నా తనూష ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.
- ★ భర్త లక్ష్మీపతితో జరిగిన గొడవ కారణంగా జంగారెడ్డిగూడెంలోని డాంగేనగర్‌కు చెందిన వివాహిత రమాదేవి ఒంటిపై టిన్నర్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంది.

హత్యలు..

- ఉండ్రాజవరం మండలం మద్రిపాలెంకు చెందిన అక్కిన అప్పమ్మను భర్త సుందరావ్రు గొంతు కోసి హతమార్చాడు.
- గణపవరం మండలం చినరామచంద్రాపురానికి చెందిన చిగురుకోట శ్రీను భార్య జ్యోతిపై అనుమానంతో కత్తితో గొంతు కోసి హత మార్చాడు.
- అత్యాచారయత్నాన్ని ప్రతిఘటించిన కాళ్ల మండలం పల్లెపాలెంకు చెందిన యువతి చిప్పాల కళ్యాణి హత్యకు గురైంది.
- తాడేపల్లిగూడెం మండలం పడాల గ్రామానికి చెందిన విప్పర్తి దైవ వరప్రసాద్ కోడలు మాలతిపై దాడి చేశాడు.
- కేసు ఉపసంహరించుకోకపోతే అంతు చూస్తానంటూ భార్య ధనలక్ష్మిపై, ఆమె తల్లిపై రాంబాబు దాడి చేశాడు.
- అనుమానంతో భీమవరం చక్కావారివీధికి చెందిన వివాహితపై భర్త రమేష్ బ్లేడుతో దాడి చేశాడు.
- ఆస్తి కోసం రోకలి బండతో నాయనమ్మను కొట్టిన మనవడు వంశీ. ఈ ఘటన ఏలూరు జిల్లా నూజివీడు మండలం పల్లెర్లమూడిలో జరిగింది. తీవ్రంగా గాయపడిన వృద్ధురాలు జయమ్మ చికిత్స పొందుతూ మృతి చెందింది.
- ముదినేపల్లి మండలం పెదగొన్నూరు శివారు ఉప్పరగూడెంలో వడాలికి చెందిన వివాహిత త్రివేణిని భర్త శివశంకర్ గొంతు నులిమి హత్య చేశాడు.

వేధింపులు..

- ★వేలేరుపాడు మండలంలోని వసంతవాడ గ్రామానికి చెందిన ఎం.సింగరాజు అదే ప్రాంతానికి చెందిన గిరిజన యువతిని వేధించడంతో అతనిపై ఫోక్సో కేసు నమోదైంది.
- ★ఏలూరులోని ఓ ప్రాంతానికి చెందిన చిన్నారిపై సమీప బంధువు వాలంటీర్ మున్నుల శ్రావన్‌కుమార్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదుపై అతనిని పోలీసులు అరెస్టు చేశారు.
- ★ఏలూరు టూటౌన్ ప్రాంతానికి చెందిన ఇంటర్ చదువుతున్న బాలికను ప్రేమ పేరుతో ఓ యువకుడు వేధిస్తున్నాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు యువకుడిపై కేసు నమోదు చేశారు.
- ★ఉండి గ్రామానికి చెందిన వితంతువు స్నానం చేస్తుండగా అదే ప్రాంతానికి చెందిన యాదాల జాన్‌వెస్లీ, అతని స్నేహితుడు జార్జి సెల్‌ఫోన్‌తో చిత్రీకరించి బెదిరింపులకు పాలపడ్డారు. బాధితురాలి ఫిర్యాదుమేరకు వారిద్దరిపై కేసు నమోదైంది.
- ★ఆగిరిపల్లి మండలం వడ్లమానులో బాలికపై లైంగిక వేధింపులకు ప్పాడిన ముగ్గురు బాలురుపై బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.
- ★తణుకు మండలం పైడిపర్రుకు చెందిన యువతిని అదే గ్రామానికి చెందిన కూరపాటి దిలీప్‌కుమార్ వేధించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అతడికి ఐదేళ్ల జైలు శిక్ష పడింది.
- ★అదనపు కట్నం కోసం నిడమర్రు మండలం మందలపర్రు గ్రామాని చెందిన బంగ లక్ష్మిని భర్త బంగ నాని, అత్తమామలు వేధింపులకు గురిచేయడంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

నేరం.. శిక్ష..

1.ఉద్దేశపూర్వకంగా వేధించినా, అవమానించినా: ఆరు నెలల నుంచి ఐదు సంవత్సరాల జైలు శిక్ష
2.అసభ్యకరంగా ప్రవర్తిస్తే : రెండు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాలు జైలు
3.బాలికపై అత్యాచారం. :7 నుంచి 10 సంవత్సరాలు
4.దౌర్జన్యం చేస్తే : మూడు సంవత్సరాలు జైలు శిక్ష
5.వ్యక్తిగత ఫొటోలు తీస్తే : 3 నుంచి 7 సంవత్సరాలు
6.లైంగికంగా వేధిస్తూ డిమాండ్ చేస్తే : ఒక సంవత్సరం శిక్ష
7.యాసిడ్, ఇతర దాడులు చేస్తే : 3 నుంచి 7 సంవత్సరాలు జైలు
8.వెంటపడి వేధిస్తే : 3 నుంచి ఏడేళ్ల జైలు

దోషులకు శిక్ష పడటమే లక్ష్యంగా ముందుకు

రాహుల్‌దేవ్‌శర్మ, ఏలూరు జిల్లా ఎస్‌పి

మహిళలపై అఘాయిత్యాలకు, దాడులకు పాల్పడే దోషులకు కఠిన శిక్ష పడటమే లక్ష్యంగా మా శాఖ ముందుకు సాగుతుంది. దిశా యాప్‌ను మహిళలు విస్తృతంగా వినియోగించేలా ప్రత్యేక కేంద్రీకరణతో ముందుకు సాగుతున్నాం. తద్వారా దిశా చట్టం ఫలితాలు బాధిత మహిళలకు దక్కేలా చర్యలు తీసుకుంటున్నాం. బాధిత మహిళ నుంచి సమాచారం అందగానే మూడు నుంచి ఐదు నిమిషాల్లో అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టడంతోపాటు ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేయడం, నేరస్తులు తప్పించుకోకుండా శిక్ష పడేలా చూడటమే మా ధ్యేయం.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

దిగమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ తయారు చేసిన స్టడీ మెటీరియల్‌ను క్లబ్ ఆధ్వర్యాన గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు మాట్లాడుతూ చిన్నతనం నుంచి చదువుతో పాటు క్రమశిక్షణ అలవర్చుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలరన్నారు. ప్రధానోపాధ్యాయుడు షేక్ పీర్ సాహెబ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలతో పాటు స్వచ్ఛంద సేవాసంస్థలు ఇస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని రాణించాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి పి.ఉమాశంకర్‌రావు, ఉపాధ్యాయుడు ఎం.బసవరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో పెరిగిన ప్రసవాల సంఖ్య

ప్రజాశక్తి - పెనుమంట్ర

ప్రభుత్వాసుపత్రిలో ఎక్కువ ప్రసవాలు జరుగుతున్నాయని పెనుమంట్ర పిహెచ్‌సి వైద్యాధికారులు కె.లావణ్య, వై.అనూష తెలిపారు. గురువారం ఆరోగ్య కేంద్రంలో బాలింతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజులుగా పెనుమంట్రలో రెండు, పోలమూరులో ఒక ప్రసవం జరిగినట్లు తెలిపారు. ఈ నెలలో 12 ప్రసవాలు చేశామని, వారంతా పెనుమంట్ర, బ్రాహ్మణచెరువు, గుడ్డ, మామిడురు, సోమరాజు ఇల్లింద్రపర్రు గ్రామాల వారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మల్లేశ్వరరావు, స్టాఫ్ నర్స్ కె.పార్వతి, ఎం.గౌరి, పిహెచ్‌ఎన్ వరంజ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు చిన్నతనం నుంచే సాంకేతిక విద్య పట్ల అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులకు ట్యాబ్‌లు అందించారని కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. సీతారామపురంసౌత్‌లోని జెడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్లో కొప్పర్రు, మల్లవరం, చిట్టవరం, వైఎస్‌పాలెం, సారవ గ్రామాల హైస్కూల్ ఎనిమిదో తరగతి విద్యార్థులకు గురువారం ఆయన ట్యాబ్‌లు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ ట్యాబ్‌ల అభ్యసనా ఫలితాలను పెంపొందించుకొని ఎంతగానో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మైలా బత్తుల సోనీ, వైస్ ఎంపిపి ఉంగరాల రమేష్‌నాయుడు, జెడ్‌పిటిసి బొక్కా రాధాకృష్ణ పాల్గొన్నారు.

పెనుమంట్ర:ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఆచంట ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. సోమరాజు ఇల్లిందపర్రులో ఎనిమిదో తరగతి విద్యార్థులకు గురువారం సర్పంచి వసంత సూర్యనారాయణ ఆధ్వర్యంలో ట్యాబ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వాసుదేవ్ మాట్లాడుతూ 23 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామానుజరావు, ఉపసర్పంచ్ గొలుగూరి సూర్యనారాయణ రెడ్డి, వైసిపి గ్రామ అధ్యక్షుడు కొవ్వూరి వెంకట సూర్యనారాయణ రెడ్డి, కొవ్వూరి వెంకటేశ్వరరెడ్డి, విద్యార్థి కమిటీ ఛైర్మన్ తెన్నేటి చినబాబు పాల్గొన్నారు.

'చంద్రబాబును రాజకీయాల నుంచి బహిష్కరించాలి'

ప్రజాశక్తి - ఆచంట

ప్రచార ఆర్భాటం కోసం అమాయక ప్రజల ప్రాణాలు తీస్తున్న చంద్రబాబు వెంటనే రాజకీయాల నుంచి తప్పుకోవాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్ కుమార్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలలో విశ్వాసం కోల్పోయి మళ్ళీ తన ప్రాభవాన్ని నిలుపుకోవడానికి ప్రజల ప్రాణాలను బలి పశువులు చేస్తున్నారని వాపోయారు. చంద్రబాబును తక్షణం రాజకీయాల నుంచి బహిష్కరించాలన్నారు. గతంలో పుష్కరాల సందర్భంగా 29 మందిని బలిగొనుకున్న చంద్రబాబు, మరలా ఇప్పుడు తన ప్రచార సభలను ఇరుకు సందుల్లో పెట్టి 8 మందిని బలి తీసుకున్నారని తెలిపారు. ఇటువంటి నాయకుడికి నాయకుడు దేశ రాజకీయ చరిత్రలోనే లేరన్నారు.

పోలమూరులో స్పోర్ట్స్ మీట్

ప్రజాశక్తి - పెనుమంట్ర

2007-2008 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పోలమూరు హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో గురువారం స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. తమతో కలిసి చదివి దూరమైన మిత్రులు దొంగ రామకృష్ణ, జిన్నా సూర్యభాస్కరరావు, వల్లి సోమేశ్వరరావు, భవిరి ఆంజనేయులను స్మరించుకుంటూ స్పోర్ట్స్ మీట్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బి.ఆంజనేయులు, స్కూల్ హెడ్‌మాస్టర్ మాట్లాడారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు మెమెంట్లోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.తాతయ్య, కె.లక్ష్మణ, సిహెచ్.స్వామి, కె.శేఖర్ పాల్గొన్నారు.

హెచ్ఐవి బాధితులకు పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి - పెనుమంట్ర

బాధితులకు పౌష్టికాహారం అందజేస్తున్న సంస్థ నిర్వాహకులు

పెనుమంట్ర ఆదు కోవడమే మానవత ఉద్దేశమని సంస్థ జిల్లా కమిటీ మెంబర్ కొట్టు సత్యనారాయణమూర్తి అన్నారు. గురువారం మాన వత ఆధ్వర్యంలో దాతల సహకారంతో పౌష్టికా హారాన్ని హెచ్ఐవితో బాధపడుతున్న 15 మందికి మానవత మండల అధ్యక్షులు చిర్ల శ్రీనివాసరెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఆర్‌కెకె సంస్థ సిపిఎస్ కొప్పిశెట్టి సీతామహాలక్ష్మి, శేషారత్నం, సంస్థ గౌరవాధ్యక్షుడు పాలి జగన్నాథ్‌రెడ్డి, ఛైర్మన్ చిర్ల సూర్యనారాయణ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసరావు, ట్రెజరర్ మురళీకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు కర్రి గోరేసుబ్బారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డి.జయదుర్గారావు, జాయింట్ సెక్రటరీ బండి ప్రసాద్, కె.సన్యాసిరెడ్డి, కస్సూరి కర్రి వేణుబాబు, డైరెక్టర్లు, దాతలు బ్రాహ్మణ చెరువు సాయినాథ్, కళ్యాణ మండపం దాతలు సాయిబాబా రెడ్డి, ఇందుకూరి బంగారురాజు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి - మొగల్తూరు

మొగల్తూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జిల్లా రిజిస్ట్రార్ ఆర్.సత్యనారాయణ గురువారం సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఇటీవల కాలంలో పేరుపాలెంసౌత్ లైన్ పల్లపాలెంకి చెందిన ఎం.ఆంజనేయులు మృతి చెందారు. ఆయితే ఆయన మరణించకముందు తన పది సెంట్ల భూమిని తన కుమారులకు రాశాడు. ఆయితే కొడుకు ఏడుకొండలు ఆ 10 సెంట్ల భూమిని తన పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. దీంతో ఏడుకొండలు భార్య శేషమ్మ అక్కడి తిరుమలి లలితకుమారి, గంగ జిల్లా కలెక్టర్ ఇటీవల ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఆదేశాల మేరకు విచారణ చేపట్టామని సబ్‌రిజిస్ట్రార్ తెలిపారు. విచారణ పూర్తయిన అనంతరం రిపోర్టు అందజేయనున్నామని తెలిపారు.

డంపింగ్ యార్డుకు భూమి కేటాయించాలి

ప్రజాశక్తి - మొగల్తూరు

మొగల్తూరు గ్రామ పంచాయతీ డంపింగ్ యార్డు కోసం తాము గుర్తించిన ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరుతూ పంచాయతీ పాలకవర్గ సభ్యులు గురువారం సబ్ కలెక్టర్ ఎం.సూర్య తేజకు వినతిపత్రం అందజేశారు. సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ, ఉపసర్పంచి బోణం నరసింహారావు, వార్డు సభ్యులు సబ్‌కలెక్టర్ సూర్యతేజను ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. డంపింగ్ యార్డు లేకపోవడంతో సేకరించిన చెత్తాచెదారం కాలువల వెంబడి వేయాల్సి వస్తోందని, దీంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. పంచాయతీ తీర్మానం చేసిన రామలింగం గుర్వాయి (గ్రామంలోని 2.30 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుంచి పంచాయతీకి స్వాధీనపరచాలని కోరారు.

తాతాజీ దాతృత్వం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు 16వ వార్డులో జరిగిన గడపగడపకు కార్యక్రమంలో మహిళ భీమవరం లక్ష్మి తన కొడుకు కాయగూరల వ్యాపారం చేసుకునేందుకు బండి ఇప్పించాలని కోరింది. ఈ నేపథ్యంలో గురువారం డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ ఆమె ఇంటికి వెళ్లి లక్ష్మి కుమారుడికి అందజేశారు. ఈ సందర్భంగా తాతాజీ మాట్లాడుతూ జగన్ తనకు స్ఫూర్తి అని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ నడుచుకుంటామని తెలిపారు. ఆయన వెంట జోగాడ, రేలంగి శ్రీను, పెట్టా కిరణ్ ఉన్నారు.

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

నిజాలను నిర్భయంగా రాసేది 'ప్రజాశక్తి'

క్యాలెండర్ ఆవిష్కరణలో పివిఎల్ నరసింహరాజు

ప్రజాశక్తి - కాళ్ల

ప్రజాశక్తి 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పివిఎల్ నరసింహరాజు

సమస్యలను అనునిత్యం వెలికితీస్తూ నిజాయితీగా, నిర్భయంగా వార్తలను ప్రచురించే సామర్థ్యం ఒక ప్రజాశక్తి దినపత్రికకు మాత్రమే ఉందని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు అన్నారు. పెదఅమిరం వైసిపి కార్యాలయంలో గురువారం ప్రజాశక్తి 2023 నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో కార్పొరేట్ పత్రికలకు పోటీగా ప్రజాశక్తి పత్రిక నిలుస్తూ కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన బడుగు, బలహీన మైనార్టీ వర్గాల ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకురావటం అభినందనీయమన్నారు. ప్రజాశక్తి దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. కాళ్ల మండలం నుంచి మూడు లక్షల 25 వేల రూపాయల యాడ్స్ సేకరించి క్యాలెండర్‌గా తీసుకురావడం అభినందనీయమని కోపల్లె సొసైటీ ఛైర్మన్ వేగేశ్న జయ రామకృష్ణంరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు, మండల అధ్యక్షులు పివిఆర్ కె.ఆంజనేయరాజు, పి.శ్రీనివాసరాజు, నాగరాజు, కాళ్ల మండల ప్రజాశక్తి విలేకరి గొట్టేటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

సిఐటియు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్

ప్రజాశక్తి - భీమవరం

భీమవరం : మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాయ్

భీమవరంలో జనవరి 2, 3, 4 తేదీల్లో జరగనున్న సిఐటియు 16వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని, 2న భారీ ర్యాలీ, బహిరంగ సభలో అన్ని తరగతుల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్ అన్నారు. మహాసభ ప్రచార జాతాను గురువారం టూటౌన్ వీరాంజనేయ జట్టు వద్ద ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాయ్ మాట్లాడుతూ 1970లో ఏర్పడిన నాటి నుండి ఉద్యోగులు, కార్మికుల ప్రయోజనాలతోపాటు దేశ ప్రజల ప్రయోజనాల కోసం సిఐటియు పని చేస్తుందన్నారు. పారిశ్రామికాభివృద్ధికి రైస్‌మిల్, స్పిన్నింగ్, పేపర్, ఆయిల్, సుగర్, జ్యూట్ వంటి పరిశ్రమలు విస్తరణకు తోడ్పడింది ప్రోత్సాహం ఇవ్వకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. రిటైల్ రంగంలో విదేశీ బడా కంపెనీల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తూ చిన్న వ్యాపారాలను ప్రయోజనాల కోసం సిఐటియు పోరాడుతుందన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని సిఐటియు ఉద్యమిస్తుందని తెలిపారు. విధిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు, నాయకులు ఎం.రామాంజనేయులు, ప్రజానాట్యమండలి నాయకులు చైతన్యప్రసాద్, ఎన్‌కె.వలీ, శ్రీరాములు, భార్గవ వెంకటేశ్వరరావు, కె.కృష్ణ నాగు పాల్గొన్నారు.

భీమవరం రూరల్: సిఐటియు 16వ రాష్ట్ర మహాసభ సందర్భంగా రెండో తేదీన మహా ప్రదర్శన, బహిరంగ సభలో అంగన్‌వాడీలు అంతా పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నేత దూసి కళ్యాణి, మండల కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బేతపూడిలో అంగన్‌వాడీలతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీతారత్నం, ఎస్.విజయలక్ష్మి, ప్రసన్న వరలక్ష్మి, వెంకటలక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

పాలకొల్లు: కేంద్రంలో మోడీ ప్రభుత్వం గద్దెనెక్కాక కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని జిల్లా పంచాయతీ కార్మికుల సంఘం కార్యదర్శి మల్లిపూడి ఆంజనేయులు విమర్శించారు. సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జవ్వాది శ్రీనివాస్, నేతలు పురుషోత్తం, దేవ సుధాకర్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం:పట్టణ చంద్రరావు అధ్యక్షతన బ్రహ్మానందరెడ్డి ఉల్లిపాయల మార్కెట్ వర్కర్స్ కమిటీ జనరల్ బాడీ గురువారం స్థానిక సుందరయ్య భవనంలో నిర్వహించారు. సమావేశంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబూరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, నేత చిర్ల పుల్లారెడ్డి మాట్లాడుతూ జనవరి 2, 3, 4 తేదీల్లో భీమవరంలో జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మోడీ అధికారంలోకొచ్చాక కార్మికుల హక్కులపై దారుణమైన దాడి కొనసాగుతుందని, పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. సమావేశంలో బంకురు నాగేశ్వరరావు, అల్లు సుబ్బారావు, గొర్రెల శ్రీను, కారక వెంకట్రావు, బేత అప్పారావు, మతల అప్పారావు, వర్రి జోగి, సిర్పు గణేష్, గంటా కోటి, మీసాల శ్రీను, సిరప్ మహేష్ పాల్గొన్నారు.

నర్సాపురం: సిఐటియు 16వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు కోరారు. మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ చేపట్టిన ప్రచార జాతా ను క్రవారం పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో జరిగిన సభలో త్రిమూర్తులు మాట్లాడుతూ ఉద్యోగ, కార్మికుల ప్రయోజనాలతోపాటు దేశ ప్రయోజనాల కోసం సిఐటియు పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము, జిల్లా ఉపాధ్యక్షులు జవ్వాది శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి: వచ్చేనెల 2, 3, 4 తేదీల్లో భీమవరంలో జరిగే సిఐటియు 16వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార జాతా గురువారం మండలంలోని కలగంపూడి, చించినాడ, యలమంచిలి, మేడపాడు, కట్టుపాలెం, ఇలపకుర్రు, దొడ్డిపట్ల, ఆడవిపాలెం గ్రామాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ కార్మిక, కర్షక సమస్యల పరిష్కారం కృషి చేస్తున్న సిఐటియు రాష్ట్ర మహాసభను ప్రతిఒక్కరూ జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జవ్వాది శ్రీనివాస్, దేవ సుధాకర్, ఐద్వా నాయకులు సరిపల్లె జయప్రభ, కెవిపిఎస్ నాయకులు గొల్ల ఏడుకొండలు, డివైఎఫ్ఐ నాయకులు తెన్నేటి స్టాలిన్, పల్లేరు వెంకటస్వామి, కోరం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలతో అన్నదాతల పరిస్థితి దయనీయంగా మారిందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం.ఆంజనేయులు విమర్శించారు. గురువారం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతంలో సిఐటియు ప్రచార జాతానుద్దేశించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ, నేతలు ఆదారం సాంబమూర్తి, కందర్ప సోనీ, కొత్తపల్లి నాగరాజు, యడ్ల చిట్టిబాబు, ఆశ అంగన్వాడీ, జట్టు కార్మికులు పాల్గొన్నారు.

ఆచంట: జనవరి 2న భీమవరంలో జరగనున్న కార్మిక, ఉద్యోగుల ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.యూస్టీ అంగన్వాడీలకు పిలుపునిచ్చారు. సిఐటియు 16వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం వల్లూరు గ్రామంలో అంగన్‌వాడీ సెక్టార్ వద్ద సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలను అరకొర జీతంతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని, కనీసం రూ.26వేలు జీతం పెంచిన దాఖలాలు లేకపోవడం కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర మహాసభలో కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ, ప్రణాళిక రూపొందిస్తారని అన్నారు. సమావేశంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు వైట్ల ఉషారాణి, వద్దిపర్తి అంజిబాబు, అంగన్‌వాడీ నాయకులు జి.కమల, బొజ్జా శ్రీదేవి, కె.నాగమణి, పి.మణి పాల్గొన్నారు.

పోడూరు: కల్లు గీత కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని గీత కార్మికులు డిమాండ్ చేశారు. స్థానిక మార్కెట్‌లోని రామాలయం వద్ద కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యాన రౌండ్‌టేబుల్ సమావేశం ఎ.వెంకటనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా నాయకులు బొంతు శ్రీనివాసరావు మాట్లాడుతూ నవరత్నాలలో గీత కార్మికుల కుటుంబాలకు అవకాశం కలిపించి సంక్షేమ పథకాలు వర్తింపచేయాలన్నారు. జిఓ 560 ప్రకారం బడికరాల భూమి ప్రతి సొసైటీకి ఇవ్వాలన్నారు. ప్రమాదం జరిగిన ప్రతి గీత కార్మికునికి వయస్సుతో సంబంధం లేకుండా రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు సిఐటియు జిల్లా నాయకులు పిల్లి ప్రసాద్ మాట్లాడుతూ జనవరి 2న సిఐటియు రాష్ట్ర మహాసభకు గీత కార్మికులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, రైతులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో బూరాబత్తుల వెంకట్రావు, మూదే మోజెస్, జక్కంశెట్టి సత్యనారాయణ, దొంగ నాగేశ్వరరావు, దూడబోయిన దుర్గారావు, దొంగ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు ఘటన దురదృష్టకరం

తోట సీతారామలక్ష్మి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

కందుకూరులో చంద్రబాబు రోడ్డు షోలో ఎనిమిది మంది మృతి చెందడం బాధాకరమని టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి తెలిపారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కొద్ది సేపు మౌనం పాటించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా కందుకూరులో టిడిపి అధినేత చంద్రబాబు రోడ్డుషోలో ఎనిమిది మంది మరణించడం దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబాలకు టిడిపి అండగా ఉంటుందని, టిడిపి నాయకులు ఆర్థిక సహాయాన్ని అందించారని తెలిపారు. రాష్ట్ర కోశాధికారి మెంటె పార్థసారథి మాట్లాడుతూ ఈ ఘటన బాధాకరమన్నారు. రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడారు. సమావేశంలో పలువురు టిడిపి నాయకులు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి శెట్టి ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి మైలాబత్తుల ఐజాక్ బాబు, నాయకులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : కందుకూరులో చంద్రబాబు సభలో మృతి చెందిన టిడిపి కార్యకర్తలు ప్రాణ త్యాగాలు పార్టీ మరువదని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి అన్నారు. పార్టీ కార్యాలయంలో గురువారం సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ ప్రభుత్వం చేతకానితనం వల్లే ఈ ఘటన జరిగిందన్నారు. ఈ సభలో టిడిపి పట్టణ అధ్యక్షులు రాంపండు, మాజీ జెడ్‌పిటిసి కిలపర్తి వెంకట్రావు, మైనార్టీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

ఆకివీడు కమిషనర్ వెంకటేశ్వరరావు బదిలీ

కొత్త కమిషనర్‌గా తిరుమలరావు

ప్రజాశక్తి - ఆకివీడు

నూతన కమిషనర్ తిరుమలరావు

ఆకివీడు నగర పంచాయతీ కమిషనర్‌గా సుమారు సంవత్సరం పైబడి పనిచేసిన సిహెచ్ వెంకటేశ్వరరావును తాడేపల్లిగూడెం బదిలీ అయ్యింది. ఆయన స్థానంలో ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న సిహెచ్ తిరుమలరావు నియమితులయ్యారు. స్థానిక నగర పంచాయతీ పాలకవర్గం అధ్యక్షతన సమావేశమై వెంకటేశ్వరరావుకు వీడ్కోలు సభ ఏర్పాటు చేసి సత్కరించారు. అదే సమయంలో నూతన కమిషనర్‌గా నియమితులైన తిరుమలరావు బాధ్యతలు స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా తిరుమలరావుకు అభినందనలు తెలిపారు.

బదిలీ అయిన వెంకటేశ్వరరావుకు సత్కారం

సమన్వయంతో పనిచేయాలి : పివిఎల్

పాలకోడేరు:వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో పని చేయాలని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు అన్నారు. వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో గురువారం పాలకోడేరు మహిళ సమైక్య భవనంలో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీ విధానాలు ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు సచివాలయం పరిధిలో కన్వీనర్లను నియమించిందని చెప్పారు. సచివాలయ కన్వీనర్లు జనవరి 1 నుంచి వాలంటీర్లు, పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికీ చేరవేయడంలో కీలక భూమిక పోషించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి భూపతి రాజు సత్యనారాయణ రాజు (వంటి రాజు) ఉప ఎంపిపి నరేష్, సర్పంచ్ పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి కృషి చేస్తా : ముదునూరి

నరసాపురం టౌన్ :నరసాపురం మున్సిపల్ బడ్జెట్ సమావేశం ఛైర్‌పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ జయరాజు అధ్యక్షతన గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు హాజరై మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొంతమందికి పెన్షన్లు తొలగింపబడ్డాయని, అర్హులైన వారి పెన్షన్లు తిరిగి పునరుద్ధరించి వారికి అందిస్తామని తెలిపారు. పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. 2023 - 2024 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను ఆమోదించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్‌పర్సన్ కొత్తపల్లి నాని, కమాన నాగిని, కౌన్సిల్ విప్ బొంతు రాజశేఖర్, కో ఆప్షన్ సభ్యులు మాట్లాడారు.

డాక్యుమెంట్ పోయినది

పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం పట్టణం, (ప్రస్తుతం 19వ వార్డు, భాగ్యలక్ష్మిపేట, మారుతీ స్వామి టెంపుల్, మండపల్లి అప్పారావు (లేటు) నా భర్త ఒరిజినల్ స్థలం డాక్యుమెంటు పోయినది. డాక్యుమెంటు నెం.2410/2011 గల దస్తావేజు మూడు నెలల క్రితం ఇల్లు మారుతుండగా పోయినది. నా ఒరిజినల్ డాక్యుమెంటు దొరికిన వారు టౌను పోలీసు స్టేషనులో గాని, ఈ క్రింది నా అడ్రసుకు గాని అందించగలరు.

మండపల్లి సునీత
సెల్: 9381029586

ప్రకటన

ఏలూరు జిల్లా, మండవల్లి మండలం, కొవ్వాడలంక గ్రామ రెవెన్యూ ప్రకారం ఇంటి వెంకటేశ్వర రావు ఉమాదేవి అను నేను ఈ క్రింది షెడ్యూల్ లోని భూమిని మా పిన్నమ్మ అయిన ... [illegible]

ఇ.వి.ఎస్.మాధవరావు
బి.ఎస్.సి., బి.ఎల్,
అడ్వకేట్ అండ్ నోటరీ, సెల్: 9440111033

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.ఎస్.నెం.25/2019 ఇన్ ఓ.ఎస్.నెం.265/2015

డిక్రీహోల్డర్:
శ్రీ కోట రాంబాబు ...డి.హెచ్.ఆర్
మరియు
శ్రీ దగ్గు పవన్ రాజా హేమంత్ కుమార్ ...జె.డి.ఆర్

పై నెంబరులో డి.హెచ్.ఆర్‌కి ఈ జె.డి.ఆర్ ఇవ్వవలసిన డిక్రీ బాకీ గాను ఈ జె.డి.ఆర్ తాలూకా ఈ దిగువ షెడ్యూల్ దాఖలాలను పైకోర్టు వారి ఎదుట డి.23.01.2023వ తేదీన ఉదయం గం.10.30 ని.ల లాయంకు వేలం వేయబడు. కావలసిన వారు హాజరయ్యి పాట పాడుకొనవచ్చును.

SCHEDULE

West Godavari District, Tadepalligudem Sub-Registry, Tadepalligudem Municipality, Gayatri Gudi Area, Election 1st Ward, Door.No.4-158-12, Plot No.80, Two portioned RCC Building in an Extent of 110 sq. yards is bouded by:
East: Sites of plot Nos.81,82
South:Site of plot No.79
West: Municipal Road
North: Municipal Road
With in the following boundaries an extent of 110 sq. yards and two portioned RCC Building therein bearing Door.No.4-158-12 with all fixtures etc., with all easementary rights etc.
DHR Value Rs.7,00,000/-
Amina Value Rs.18,00,000/-
తాడేపల్లిగూడెం జి.వి.ద్వారకానాధ్
తేది: 29-12-22 న్యాయవాది,తాడేపల్లిగూడెం.

పత్రికా ప్రకటన

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE COURT, BHIMAVARAM
O.S.No.7/2016

Plaintiffs : Bikkina Sekhar
And
Defendants: Sabbavarapu Bala Sesha Ratna Kumari, W/o.Late Uma Maheswara Rao, D.No.4-61, Near Sowbhagya Lakshmi temple, H/o.Head Post Maste, Sathrampadu ,Eluru, W.G.Dist.
2.Sabbavarapu Gopi Krishna, S/o.Late uma maheswararao, D.No.4-61, Near Sowbhagya lakshmi temple, H/o.Head post Master, Sathampadu, Eluru, W.G.Dist.
3.Sabbavarapu Mohan Sai Krishna, S/o.Late Uma maheswararao, D.No.4-61, Near Sowbhagya lakshmi temple, H/o.Heas post master, Sathrampadu, Eluru, W.G.Dist.

పై నెంబరు దావాలో మీ యొక్క హాజరు నిమిత్తం దావా సమన్సు పై అధికారుల ద్వారా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారాను పంపించినను వాటిని మీరు అందుకొని యుండలేదు. అందు వలన మీరు డి.3-1-2023 తేదీన ఉదయం 10.30 ని.లకు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి పైకోర్టు వారి ఎదుట మీ ఆక్షేపణలు తెలియపరుచుకొనవలెను. అట్లు హాజరు కానిచో మీ పరోక్షంలో సదరు దావాను తీర్మానించబడును అని ఇందుమూలముగా మీకు తెలియచేయడమైనది.

పి.రాజారావు
భీమవరం 28-12-2022 వాది తరపు అడ్వకేట్, భీమవరం.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం.114/2021

పిటీషన్:
వాది: వేగేశ్న జగన్నాధ రాజు
మరియు
ప్రతివాది: అన్నంరెడ్డి వెంకటలక్ష్మి

అన్నంరెడ్డి వెంకటలక్ష్మి, తండ్రి : వెంకటరెడ్డి, తాడేపల్లిగూడెం, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, ప.గో.జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలో ప్రతివాదికి దావా సమన్సు పంపగా సదరు ప్రతివాది దావా సంగతులు తెలియుండి సమన్సు తీసుకోకుండా evade చేయుచున్నందున Substituted Service ద్వారా అమలు జరుపుటకు గాను డి.20-01-2023కి క్రిక్వోర్టు వారు వాయిదా వేసినారు. కావున మీరు సదరు వాయిదా రోజున ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలియపరచవలెను. లేనియెడల మీ పరోక్షముగ పై నెంబరు దావా తీర్మానించబడును అని ఇందుమూలముగ తెలియపరచడమైనది.

బి.వి.ఎస్.ఆర్.కె.మనోహర్, బి.కామ్., బి.ఎల్,
తేట జగదీష్ కుమార్, బి.కామ్., బి.ఎల్.,
అడ్వకేట్స్, తాడేపల్లిగూడెం.
తేది: 29-12-22 సెల్: 9441054463, 8096026627

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

భీమవరం బ్రాంచ్, జువ్వలపాలెం రోడ్డు, భీమవరం - 534202.
ఫోన్: 08816-222540, ఇ-మెయిల్ : iob1091@iob.in

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి రూల్సు 8(6) మరియు 9(1) నిబంధనల ప్రకారం)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు ప్రకటన ... [illegible] ... https://iob.auctiontiger.net ...

1. ఋణగ్రహీత/ తనఖాదారుల పేరు మరియు చిరునామా : శ్రీ సాధనాల రాఘవకృష్ణ, తండ్రి : సత్యనారాయణ, డి.నెం.1-125, వారాటిపర్త్య కాలనీ, ముత్యాలపల్లి (పోస్ట్), మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా ... హామీదారు : శ్రీ సాధనాల సత్యనారాయణ, తండ్రి : ఎస్. వెంకటరామయ్య, డి.నెం.1-125, వారాటిపర్త్య కాలనీ, ముత్యాలపల్లి (పోస్ట్), మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

ఎన్‌పిఎ తేదీ : 31.03.2018 | డిమాండ్ నోటీసు తేది : 24.04.2018

డిమాండ్ నోటీసులో క్లెయిమ్ చేయబడిన బకాయి మొత్తం : తేది.28.02.2018 నాటికి రూ.19,31,392/- ... స్వాధీన నోటీసు తేది : 12.07.2018 ... స్వాధీన నోటీసులో క్లెయిమ్ చేయబడిన బకాయి మొత్తం : తేది.12.07.2018 నాటికి రూ.20,27,996/- ...

తనఖాపుంచిన ఆస్తుల వివరములు

ఆస్తి నెం.1 : (శ్రీ సాధనాల సత్యనారాయణ పేరున గల ఆస్తి) ... [illegible]

ఇ-వేలం తేది మరియు సమయం	తేది.18.01.2023న ఉదయం 11 గంట నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రతి 10 ని.ల పొడిగింపుతో ...
రిజర్వు ధర	రూ.26,70,000/- ...
ధరావత్తు సొమ్ము	రూ.2,67,000/- ...
ఇయంఓడి రెమిటెన్స్	EFT / NEFT / RTGS ద్వారా ఈ-అకౌంట్ నెంబర్ సిస్టమ్ అకౌంట్ నెం.109102000002222, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్ IOBA0001091, favouring ...
బిడ్ పెంచుదల	రూ.50,000/-
ఆస్తి తనిఖీ	తేది.02.01.2023న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ...
ఇయంఓడి తో బిడ్ కోసం ఆన్‌లైన్‌లో సమర్పించవలసిన తేది	తేది.02.01.2023 ఉదయం 10 గం.ల నుండి ప్రారంభం
ఇయంఓడి తో బిడ్ కోసం ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పించవలసిన చివరి తేది	తేది.17.01.2023
ఎన్‌కంబరెన్స్ ఏమైనా ఉన్నచో	తెలియదు

...తదుపరి వివరాలకు దయచేసి చూడండి : https://iob.auctiontiger.net

ప్రదేశం : భీమవరం
తేది : 29-12-2022

సం/- అధీకృత అధికారి
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్